ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 29.09.2025 సమయం : 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ ఆర్థికాభివృద్ధికి, సామాజిక పురోగతికి నైపుణ్యం, విజ్ఞానం చాలా అవసరమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.

2. సముద్ర భద్రత ప్రమాదాలను పరిష్కరించడంలో, విపత్తులను ఎదుర్కోవడంలో కోస్ట్ గార్డ్ కీలకపాత్ర పోషిస్తోందని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ప్రశంసించారు.

3. ఈరోజు ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పాటిస్తున్నారు.

4. ఈరోజు సౌరాష్ట్ర, కచ్‌లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది.

**PREZ-OFFICERS**

ఈనాడు డేటా ఆధారిత ప్రపంచంలో గణాంకాల ఔచిత్యం విపరీతంగా పెరిగిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. డేటా ప్రొటేషనర్లు ఈరోజు రాష్ట్రపతి భవన్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిశారు. ఈ సందర్భంగా మాట్లడుతూ ముర్ము... నైపుణ్యం, విజ్ఞానం, ఏ దేశానికైనా ఆర్థికాభివృద్ధికి, సామాజిక పురోగతికి చాలా అవసరమన్నారు. ఇంజనీర్లు ఒక దేశ సాంకేతిక పురోగతిని ముందుకు తీసుకెళ్లడంలో కీలకపాత్ర పోషిస్తారని, ప్రభుత్వం పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి సారించడంతో ఇంజనీరింగ్ రంగం గణనీయమైన వృద్ధికి

సిద్ధంగా ఉందని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలకు సాంకేతిక సహకారం అందించడంలో కేంద్ర ప్రజా పనుల శాఖ వంటి సంస్థలు ముందగుడు వేయాలని రాష్ట్రపతి కోరారు.

**NSD**

**EVE. RAJNATH - COMMANDERS CONF**

దేశ సమగ్రత, భద్రతా చట్రంలో కృత్రిమ మేధ, డ్రోన్ల వంటి వినియోగం ఎంతైనా అవసరమని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పునరుద్ఘాటించారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన 42వ భారత తీర రక్షక దళ కమాండర్ల సమావేశంలో ప్రసంగిస్తూ మంత్రి... సైబర్, ఎలక్ట్రానిక్ వార్ ఫేర్ వంటి ముప్పుల నుంచి దేశ రక్షణ కోసం ICG వినియోగం నిరంతర ప్రక్రియగా ఉండాలని, ఇందుకు సంబంధించిన శిక్షణ, పరికరాలను సమయానుకూలంగా అప్ గ్రేడ్ చేయాలని అన్నారు.

**బైట్ ... రాజ్ నాథ్ సింగ్**

సముద్ర భద్రత ప్రమాదాలను పరిష్కరించడంలో, విపత్తులను ఎదుర్కోవడంలో కోస్ట్ గార్డ్ కీలకపాత్ర పోషిస్తోందని రాజ్ నాథ్ ప్రశంసించారు. అంతర్గత, బాహ్య భద్రతను నిర్వర్తించడంలో కూడా కోస్ట్ గార్డ్ నిరంతరం ముందుండి ధైర్యంగా పని చేస్తోందని అన్నారు.

**NSD**

**PM-DELHI BJP OFFICE**

ఢిల్లీలోని దీన్ దయాల్ ఉపాధ్యాయ మార్గ్ లో నూతనంగా నిర్మించిన ఢిల్లీ బిజెపి కార్యాలయాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ప్రారంభించారు. ఈ కార్యాలయానికి 2023 జూన్ 9న బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోదీ... నవరాత్రి సందర్భంగా ఢిల్లీ బిజెపి కొత్త కార్యాలయాన్ని ప్రారంభించామని, 1980లో బిజెపి స్థాపించబడి 45 సంవత్సరాలు పూర్తి చేసుకుందని చెప్పారు. గత దశాబ్దాలుగా అసంఖ్యాకులైన కార్యకర్తల అంకితభావం, కృషి ఫలితంగా ఢిల్లీ బిజెపి శాఖకు పటిష్టత చేకూరిందని మోదీ చెప్పారు.

**బైట్ ... మోదీ**

**NSD**

**HEART DAY:**

ఈరోజు ప్రపంచ హృదయ దినోత్సవా న్ని పాటిస్తున్నారు. హృదయ సంబంధ వ్యాధులు , వాటి నివారణ, ప్రపంచవ్యాప్తంగా వాటి ప్రభావం గురించి ప్రజలలో అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 29న ఈ దినోత్సవాన్ని పాటిస్తారు. ప్రపంచ హృదయ దినోత్సవం నాడు గుండె సంబంధ ఆరోగ్యం గురించిన ప్రాముఖ్యతను ప్రముఖంగా తెలియజేస్తారు. గుండె సంబంధిత వ్యాధులను నివారించడానికి చురుకైన చర్యలను తీసుకోవాలని ఈ దినోత్సవం ప్రోత్సహిస్తుందని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జెపి నడ్డా సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు. సమతు ల పోషకాహారం , క్రమం తప్పకుండా వ్యాయామం , ఒత్తిడి నిర్వహణ ద్వారా బలమైన , గుండె ఆరోగ్యాన్ని నిర్వహించడం గురించి అవగాహనను పెంచడానికి ముఖ్యమైన వేదికను ఈ దినోత్సవం అందిస్తుందని నడ్డా అన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించడం ద్వారా , ప్రతి ఒక్కరు గుండె జబ్బుల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చునని మంత్రి అన్నారు.

**NSD**

**FINANCE MINISTER-TN VISIT**

శనివారం జరిగిన టీవీకే రాజకీయ ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో మరణించిన వారి సంఖ్య 41 కి చేరడంతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు కరూర్‌ను సందర్శించారు. ఈ తొక్కిసలాట గురించి వివరాలు తెలుసుకోవడానికి ప్రధానమంత్రి తనను , మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్‌ను కరూర్ ను సందర్శించాలని కోరినట్లు చెప్పారు. చాలా మంది తమ ఆప్తులను కోల్పోవడం దురదృష్టకరమని, దీనివల్ల అనేక కుటుంబాలు , గాయపడి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వ్యక్తులు నష్టపోయారని అన్నారు. జిల్లా యంత్రాంగం కేంద్ర ప్రభుత్వానికి వివరాలను అందించిన తర్వాత , మృతులకు రెండు లక్షల రూపాయలు , గాయపడిన వారికి 50 వేల రూపాయల సహాయ మొత్తాన్ని ప్రత్యక్ష ప్రయోజన బదిలీ పథకం కింద వారి కుటుంబాలకు అందజేయనున్నట్లు మంత్రి తెలియజేశారు. ఈ సంఘటనపై తన ప్రగాఢ సంతాపాన్ని, విచారాన్ని వ్యక్తం చేశారు.

**NSD**

**REV INDIA- BHUTAN - RAIL PROJECTS**

కోక్రాఝర్ – గెలేఫు – బనార్హత్ సంస్థ మధ్య రెండు క్రాస్ బార్డర్ రైలు అనుసంధాలను ఏర్పాటు చేయడానికి భారత్ – భూటాన్ లు అంగీకరించాయి. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ రైలు ప్రాజెక్టు గురించి తెలియజేస్తూ... 3 వేల 456 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 69 కిలో మీటర్ల రైలు మార్గాన్ని, 577 కోట్ల రూపాయల వ్యయంతో 20 కిలో మీటర్ల రెండవ రైలు మార్గాన్ని చేపట్టారని, ఈ ప్రాజెక్ట్ భూటాన్ లోని 2 ముఖ్యమైన నగరాలను కులుపుతుందని చెప్పారు.

బైట్ ... వైష్ణవ్

ఈ సందర్భంగా విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ... భారత్ – భూటాన్ ల మధ్య రైలు కనెక్టివిటి ప్రాజెక్టుల్లో ఇదే మొదటిదని చెప్పారు. గత సంవత్సరం ప్రధానమంత్రి నరేంద్రమోదీ భూటాన్ పర్యటన సందర్భంగా ఈ ప్రాజెక్ట్ విషయంలో ఒక అవగాహన ఒప్పందం కుదిరిందని ఆయన తెలియజేశారు.

**NSD**

**IMD-WEATHER**

ఈరోజు సౌరాష్ట్ర, కచ్‌లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిస్తూ భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. గుజరాత్ , కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్రలలో ఈరోజు భారీ వర్షాల నేపధ్యంలో ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. అండమాన్ , నికోబార్ దీవులు , ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపురలోని కొన్ని ప్రాంతాలలో కూడా రాబోయే 2, 3 రోజుల్లో తేలికపాటి నుండి ఒక మోస్తారు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఆంధ్రప్రదేశ్, గుజరాత్, బీహార్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఒడిశా, అండమాన్ నికోబార్ దీవులు , తెలంగాణ, పశ్చిమ బెంగాల్, సిక్కింలలో రాబోయే 4, 5 రోజుల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని కూడా వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

**SEC:**

తెలంగాణలో 565 స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల యింది. ముందుగా జడ్పీటీసీ , ఎంపీటీసీ ఎన్నికలు , తర్వాత సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికల సంఘం

నిర్ణయించింది. మొత్తం 5 దశల్లో ఎన్నికలు నిర్వహిస్తారు. 565 మండలాల్లో ఎన్నికలు జరుగుతాయి. ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు వచ్చేనెల 23, 27 తేదీల్లో రెండు దశల్లో ఎన్నికలు జరుగుతాయి. వార్డు మెంబర్లు, సర్పంచ్ ఎన్నికలు వచ్చేనెల 31, నవంబర్ 4, 8 తేదీల్లో మూడు దశల్లో జరుగుతాయి.

**MIDDAY**

**SANJIO EP-1 29.09.2025**
**PREZ-OFFICERS**

The probationers of the Indian Statistical Service (ISS), Indian Skill Development Service (ISDS), and Central Engineering Service (CES) today called on the President Droupadi Murmu, at Rashtrapati Bhavan. Addressing the ISS officers, the president said that in today's data-driven world, the relevance of statistics has grown immensely, and these officers have played a crucial role in it. The President told the ISDS officers that skill and knowledge are the true engines of economic growth and social progress for any nation. She also said that countries that develop a highly skilled workforce are better equipped to respond to global challenges and seize emerging opportunities in various areas of development. While talking to CES officers, she said that engineers play an instrumental role in advancing a nation's technological progress, and with the government's focus on large-scale infrastructure development, the engineering sector is set for significant growth. The President also urged organizations like the Central Public Works Department (CPWD) to take the lead in providing the technical foundation for these initiatives.

**<><>SAMARTH/SAUMYA/1759**

**SANJIO EP-I 29.09.2025**
**PM-DELHI BJP OFFICE**

Prime Minister Narendra Modi today inaugurated the newly built Delhi BJP office at Deen Dayal Upadhyay Marg in the national capital. The foundation stone for this office was laid by by BJP President Jagat Prakash Nadda on 9th of June, 2023. Addressing the gathering on occasion, Prime Minister Narendra Modi said that Delhi BJP has got a new office on the pious occasion of Navratri. He said, the BJP has completed 45 years since it was founded in 1980. Mr Modi highlighted that the strength of Delhi BJP which it

holds is a result of dedication and hardwork of its countless workers over the past decades. Speaking on the occasion, BJP President Jagat Prakash Nadda said that Prime Minister Modi has dedicated every moment of his life to the Nation and the party. Earlier, Delhi BJP chief Virendra Sachdeva said that the new office is not just a workplace but a centre of values where the culture and spirit of the party are nurtured among workers.

**<><> Anand/ Ph/ Aditya 1756**

**SANJIO EP-1 29/09/2025**

**REV INDIA- BHUTAN - RAIL PROJECTS**

India and Bhutan have agreed to establish two cross border rail links projects at a total outlay of four thousand 33 crore rupees. The Railway Project includes Kokrajhar-Gelephu and Banarhat-Samtse. Addressing a joint press conference in New Delhi, Union Railway Minister Ashwini Vaishnaw said the project will connect two important cities of Bhutan namely Gelephu and Samtse. He said, these two projects will take off from the Indian Railway network at Kokrajhar in Assam and Banarhat in West Bengal. Mr Vaishnaw added that around 69 kilometer long rail route project between Kokrajhar-Gelephu will be constructed at an estimated cost of three thousand 456 crore rupees, While 20 kilometer long Banarhat-Samtse rail project will be constructed at a cost of 577 crore rupees. The Minister said that the entire investment in these railway projects will be made by India.

**(Byte - Ashwini Vaishnaw)**

Speaking on the occasion, Foreign Secretary Vikram Misri said that this will be the first set of rail connectivity projects with Bhutan by India. He said, the Memorandum of Understanding for this connectivity was actually signed last year during the visit of Prime Minister Narendra Modi to Bhutan. Mr Misri highlighted that India and Bhutan share a relationship of exceptional trust, mutual respect and understanding. He said, this is a relationship that is rooted in cultural and civilizational ties, extensive people-to-people relations, and our shared developmental and security interests. He said, India is top trading partner of Bhutan. Mr Misri said, India has been Bhutan's largest provider of developmental assistance and has played a vital role in its modernisation, especially in the areas of infrastructure and the overall economic development of the country.

**(Byte - Vikram Misri)**

**<><>DIPENDRA/ANAND/1739**

**SANJIO:HC EP-I 29.09.2025**

**FINANCE MINISTER-TN VISIT**

Union Minister for Finance Nirmala Sitaraman today visited Karur were the death toll has risen to 41 due to stampede in TVK political rally on Saturday. Interacting with the media at Karur today, she said that Prime Minister had asked her and Union Minister of State Dr. L. Murugan to visit Karur to ascertain details about the stampede. She said that it was very unfortunate that many had lost their loved ones, which had hurt many families and also individuals who have been wounded and are under treatment at the hospitals. The Minister informed that the relief amount of two lakh rupees to the bereaved and 50 thousand rupees to the wounded would be given to the families under the Direct Benefit transfer scheme after the District administration provides the details to the Central Government. Expressing her sincere condolences and sorrow on the incident, the Minister said that it was not for her to pass judgements or criticise anyone. Earlier, the Ministers visited the venue of the unfortunate event and also to the houses of the bereaved besides visiting those at hospitals.

**<<<>>> Joy/Chennai/ MAIL/ 1659 HRS**

**SANJIO EP-I 29.09.2025**

**EVE. RAJNATH - COMMANDERS CONF**

Defence Minister Rajnath Singh has emphasised for integrating Artificial Intelligence, drones, and automated response mechanisms into the country's maritime security framework. Addressing the inaugural session of the 42nd India Coast Guard (ICG) Commanders' Conference in New Delhi today, Mr Singh said that ICG must continuously adapt, upgrading its training and equipment to guard against threats like cyber and electronic warfare. Mr Singh underlined that automated surveillance networks and AI-enabled systems are essential to reduce response times to seconds and ensure readiness at all times.

**(BYTE - RAJNATH)**

He highlighted that instability in neighbouring countries often spills into the maritime domain. Mr Singh cited frequent developments in Myanmar, Bangladesh, Nepal, and other regional nations that impact coastal security, especially in the Bay of Bengal, through refugee influx, illegal migration, and irregular maritime activities. He urged the ICG to maintain not just routine surveillance but also geopolitical awareness and readiness to respond swiftly to external developments.

**(BYTE - RAJNATH)**

Mr Singh also highlighted that women officers today serve as frontline warriors, being trained and deployed in various fields. He said this transformation reflects the government's vision of inclusive participation, where women contribute equally in leadership and operational capacities.

**(BYTE - RAJNATH)**

The Minister further lauded the Coast Guard’s crucial role in addressing maritime security threats and managing disaster situations. He said the Coast Guard consistently serves as the first line of response. He emphasised that the Coast Guard plays a vital role in ensuring both internal and external security.

**(BYTE - RAJNATH)**

The three-day Conference that will conclude tomorrow has brought together the service’s senior leadership to deliberate on strategic, operational, and administrative priorities in the backdrop of evolving maritime security challenges and the growing strategic significance of the Indian Ocean Region.

**<><> PALLAVI/1556 HRS**

**GAURAV DP-I 29.09.2025**

**NADDA - WORLD HEART DAY**

Today is World Heart Day. The day is observed every year on 29th of September to raise public awareness about cardiovascular diseases, their prevention and their global impact. In a social media post, Union Health Minister J P Nadda said that World Heart Day highlights the importance of cardiovascular health and encourages proactive measures to prevent heart-related illnesses. He said, it provides a vital platform to spread awareness about maintaining a strong and healthy heart through balanced nutrition, regular exercise, and stress management. The Minister said that by adopting healthy lifestyles, individuals can significantly reduce the risk of heart disease and improve overall well-being. Mr Nadda said, the day inspires communities to prioritize early detection, timely treatment, and heart-friendly habits for a longer, healthier life.

**<><>DIPENDRA/1314 HRS**

**GAURAV DP-I 29.09.2025**

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has issued a red color warning for heavy rainfall at isolated places over Saurashtra and Kutch today. The weather department has also issued an orange color warning for heavy

rainfall today over Gujarat, Konkan, Goa and Madhya Maharashtra. Parts of Andaman and Nicobar Islands, Chhattisgarh, Coastal Andhra Pradesh and Nagaland, Manipur, Mizoram and Tripura are also expected to receive light to moderate rainfall in the coming 2 to 3 days. The weather department further predicted thunderstorms and lightning conditions in parts of Andhra Pradesh, Gujarat, Bihar, Jharkhand, Madhya Pradesh, Odisha, Andaman and Nicobar Islands, Telangana, West Bengal and Sikkim during the next 4 to 5 days.
**<><>ISHANI/PRIYA/1313HRS**